

కెసిఆర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

కేంద్రం నిర్లక్ష్యం.. రాష్ట్రం ఔదార్యం

- ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనుల జాప్యంపై కెసిఆర్ అసహనం
- ప్రజల సౌకర్యార్థం బిటి రోడ్డు వేయాలని ఆర్ అండ్ బి మంత్రిని ఆదేశించిన సిఎం

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

ప్రజల, వాహనాదారుల అవస్థలను తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఔదార్యం చాటుకుంది. ఐదేళ్ల కిందట శంకుస్థాపన చేసిన ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు పనుల జాప్యంపై, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై సిఎం కెసిఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా ఉప్పల్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు వరంగల్ జాతీయ రహదారిపై చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఈ రోడ్డును ఆధునీకరించాల్సి ఉంటుంది. కానీ ఎలివేటెడ్ కారిడార్ పనులు మరో రెండు మూడేళ్లయినా పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ క్రమంలోనే మంత్రి మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి సోమవారం సచివాలయంలో సిఎం కెసిఆర్‌ను కలిసి ఉప్పల్, నారపల్లి రోడ్డు పరిస్థితిని వివరిస్తూ ఓ వినతిపత్రం అందించారు. వెంటనే స్పందించిన సీఎం కేసీఆర్.. ఉప్పల్ నుంచి నారపల్లి సీపీఆర్ఐ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులతో నిమిత్తం లేకుండా, ప్రజల, వాహనదారుల సౌకర్యార్థం కారిడార్‌కు రెండు వైపుల నాణ్యమైన బీటీ రోడ్డు వేయాలని ఆర్అండ్‌బీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని ఆదేశించారు. యాదాద్రి, వరంగల్ వరకు లక్షల వాహనాల రాకపోకలు సాగిస్తున్న ఈ రోడ్డును వెంటనే ఆధునీకరించాలని, సాధ్యమైనంత త్వరగా బీటీ రోడ్డు వేయాలని ఉన్నతాధికారులను సూచించారు. తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలని, ఐదేండ్ల కిందట మొదలు పెట్టిన పనులు నేటికీ 50శాతం కూడా పూర్తి చేయకపోవడం శోచనీయం అన్నారు. ఉప్పల్, పీర్జాదిగూడ మీదుగా రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు కేంద్రం చేయాల్సిన పనులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయం పట్ల మంత్రి మల్లారెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి.. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటిని విడిచి బయటకు రావొద్దు

హైదరాబాద్‌లో భారీవర్షం

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ జంటనగరాల పరిధిలో సోమవారం భారీ వర్షం కురిసింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుంచి రావొద్దని డిఆర్ఎఫ్ కోరింది. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తుండగా.. నగరాన్ని నల్లటి దట్టమైన మేఘాలు కమ్మేశాయి. నాచారం, మల్లాపూర్, ముషీరాబాద్, కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, నారాయణగూడ, హిమాయత్‌నగర్, యూసుఫ్‌గూడ, కుత్బుల్లాపూర్, తిరుమలగిరి, అల్వాల్, బోయినపల్లి, జవహర్‌నగర్, బేగంపేట, బొల్లారం, మారేడ్‌పల్లి, చిలుకలగూడ, తార్నాక, ఓయూ, లాలాపేట, హబ్సీగూడలో భారీ వర్షం కురుస్తున్నది. మెహదీపట్నం, ఆసిఫ్‌నగర్, చైతన్యపురి, గుడి మల్కాపూర్, నాంపల్లి, మల్‌కపేట, దిల్‌సుఖ్‌నగర్, ఖైరతాబాద్, పంజాగుట్టా, లక్డీకపూల్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, రామంతాపూర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, సుల్తాన్‌బజార్, బేగంబజార్, బషీర్‌బాగ్‌తో పాటు పలు ప్రాంతాల్లో భారీ వాన కురుస్తున్నది. కూకట్‌పల్లి, కాచిగూడ, విద్యానగర్, అంబర్‌పేట, ఉప్పల్, ఘట్కేసర్, రాజేంద్రనగర్, గండిపేట, కోఠి, అబిడ్స్‌తో పాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మరో వైపు ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలగింది. హైదరాబాద్ – విజయవాడ రహదారిపై రాకపోకలు స్తంభించాయి. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి హైదరాబాద్ వైపు రాకపోకలు నిలిచాయి.

వర్షంధాటికి దారి కనిపించకపోవడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. భారీ వర్షంతో డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి. ఈ సందర్భంగా టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేసింది. అవసరముంటే 040–21111111, 9000113667 నంబర్లలో సంప్రదించాలని డీఆర్ఎఫ్ సూచించింది.

భూసేక'రణం'


- నేషనల్ హైవే, రైల్వే మార్గాలకు భూములిచ్చేందుకు రైతుల నిరాకరణ
- రోడ్లెక్కి ఆందోళనలు
- మొండిగా వ్యవహరిస్తున్న కేంద్రప్రభుత్వం
- నేడూ 'గ్రీన్‌ఫీల్డ్ హైవే' సర్వే.. ఉద్రిక్తతకు ఛాన్స్

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

జాతీయ ప్రాజెక్టుల భూసేకరణ విషయంలో కొన్ని నెలలుగా ఖమ్మం జిల్లాలో తీవ్ర రాద్ధాంతం నెలకొంది. కార్పొరేట్ల కోసం ఏర్పాటు చేస్తున్న రోడ్లు, రైల్వేమార్గాలతో జిల్లా రైతులు భారీ మొత్తంలో భూములు కోల్పోతున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితుల్లో కనీసం 70% మంది అయినా ఆమోదిస్తేనే భూసేకరణ చేయాలి. ప్రజాభిప్రాయ సేకరణలో వందశాతం నిరసనలు వ్యక్తమవుతున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం మొండిగా వ్యవహరిస్తుండటంపై నిర్వాసితులు మండిపడుతున్నారు. రైల్వేలైన్, గ్రీన్‌ఫీల్డ్ హైవేలకు కలిపి జిల్లాలోని 11 మండలాల్లో రెండువేల ఎకరాలకు పైగా భూములు, విలువైన ఆస్తులను రైతులు కోల్పోతున్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం చింతకాని మండలంలో ఆదివారం నిర్వహించిన సర్వే ఉద్రిక్తతతకు దారితీసింది. బాధితులు అడ్డుకున్న నేపథ్యంలో మంగళవారం మరోమారు సర్వే చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. భారీగా పోలీసుబలగాలను సమాయత్తం చేస్తున్నారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నిర్వాసితులకు మద్దతుగా నిలిచాయి. సర్వేను ఎట్టిపరిస్థితిలో కొనసాగనివ్వమని రైతులు గట్టి పట్టుదలతో ఉండగా.. ఎట్టి పరిస్థితుల్లోనూ సర్వేను ఆపొద్దని అధికారులకు ఆదేశాలు అందినట్టు తెలిసింది.

పేరుకే ప్రజాభిప్రాయ సేకరణ..

పేరుకే ప్రజాభిప్రాయ సేకరణ అనే రీతిలో ఈ తతంగం నడుస్తోంది. అదానీ అండ్ కోకు మేలు చేసేందుకు మహారాష్ట్రలోని నాగపూర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి వరకు నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ హైవేతో పాటు డోర్నకల్ టూ మిర్యాలగూడ రైల్వేలైన్ నిర్మాణం విషయంలో జిల్లా రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. ఈ రెండు జాతీయ ప్రాజెక్టుల కోసం సేకరిస్తున్న భూములు ఖమ్మం నగరానికి అత్యంత చేరువగా ఉండటం.. ఎంతో విలువైన ఖనిజ నిక్షేపాలతో పాటు సారవంతమైనవి కావడంతో రైతులు భూములిచ్చేందుకు ససేమిరా ఒప్పుకోవడం లేదు. పోనీ పరిహారం తగినట్టుగా ఉందా.. అంటే అదీ లేదు. రూ.కోట్లలో ఈ భూముల విలువ ఉంటే రూ.లక్షల్లో పరిహారం ఇస్తామంటున్నారు. దీనిపై చింతకాని మండలంలో ఆదివారం చేపట్టిన గ్రీన్‌ఫీల్డ్ హైవే భూసేకరణ సర్వేను రైతులు అడ్డుకున్నారు. భారీ పోలీసు బలగాలతో వచ్చిన రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు రైల్వేలైన్ విషయంలోనూ ఖమ్మంరూరల్, ముదిగొండ, నేలకొండపల్లి మండలాల రైతాంగం నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. ఈ రైల్వేలైన్ విషయంలో స్థానిక ఎంపీ, బిఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపి వద్దిరాజు రవిచంద్రను కలిసి రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఎంపి నామతో కలిసి ఢిల్లీ వరకూ వెళ్లి తమ అభ్యంతరాలు తెలిపారు. అయినా కేంద్రం ఈ పనులేవీ ఆపకుండా మొండిగా ముందుకు సాగుతోంది.



గ్రీన్‌ఫీల్డ్‌పై గరంగరం..

కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ నియోజకవర్గం నాగపూర్ నుంచి తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం మీదుగా ఎపిలోకి ప్రవేశించే గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం ఎక్కడ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినా నిరసనలే వ్యక్తమయ్యాయి. ఖమ్మం జిల్లాలో మధిర మండలం సిరిపురం, రఘునాథపాలెం మండలకేంద్రంలో రెండుసార్లు, ఇప్పుడు చింతకాని మండలంలో సర్వే విషయంలోనూ ఉద్రిక్త పరిణామాలే చోటుచేసుకున్నాయి. రైతులు 'ప్రాణాలైనా తీసుకుంటాం...భూములు మాత్రం ఇవ్వం' అని తేగేసి కూర్చున్నా రెండు వందమందికి పైగా పోలీసు భద్రత మధ్య సర్వే తంతును అధికారులు కొనసాగించడం గమనార్హం. సర్వేకు నిరసనగా రైతులతో కలిసి సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నేతలు కొదుమూరు– చిన్నగోపతి రహదారిపై రాస్తారోకో చేశారు. ఎకరం రూ.1.50 కోట్ల విలువున్న భూమికి రూ.25 లక్షలతో సరిపెట్టి, భూములు లాక్కోవాలని చూస్తే సహించేది లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. మూడుసార్ల ప్రజాభిప్రాయ సేకరణను నిర్వాసితులు తిరస్కరించినా కేంద్రం మొండివైఖరిపై మండిపడ్డారు. నిర్వాసితుల గోడు వినకుండా మంగళవారం మరోమారు పెద్ద ఎత్తున పోలీసుబలగాలను తరలించైనా సర్వే చేయాలని ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు అందాయని తెలుస్తోంది.

నేటి సర్వేను దీటుగా ప్రతిఘటించాలని బాధితులు కూడా సిద్ధమవుతున్నారు.

రైల్వేలైన్ విషయంలోనూ మొండిగా కేంద్రం..

డోర్నకల్– మిర్యాలగూడ రైల్వేలైన్ విషయంలోనూ కేంద్రం మొండిగా వ్యవహరిస్తోంది. అలైన్‌మెంట్ మార్చి ప్రత్యామ్నాయంగా మోటమర్రి–విష్ణుపురం మార్గాన్ని ఎంచుకోవాలని ఎంపి నామ నాగేశ్వరరావు కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలిసి విన్నవించారు. డోర్నకల్–మిర్యాలగూడ రైలుమార్గంతో ఖమ్మం రూరల్ మండలం జాన్‌బాద్‌తండా, బోడవీరా తండా, దారేడు, గుండాల తండా, గూడురుపాడు, ఎం వెంకటాయపాలెం, ఆరెకోడు, ఆరెంపుల, బారుగూడెం, పొన్నెకల్, మద్దులపల్లి, తెల్దారుపల్లి, ముదిగొండ మండలం లక్ష్మీగూడెం, మేడేపల్లి, ధనియాగూడెం, కట్టకూర్, నేలకొండపల్లి మండలం ఆరెగూడెం, ఆచార్లగూడెం, కోనాయిగూడెం, నేలకొండపల్లి, బోదులబండ, పైనంపల్లిలో కలిపి సుమారు 600 ఎకరాలకు పైగా విలువైన భూములను రైతులు కోల్పోతున్నారు. రియల్‌వెంచర్లు, జనావాసాల మధ్య నుంచి ఈ రైలుమార్గం వెళ్తోంది. ఈ రైలుమార్గానికి గడికో అలైన్‌మెంట్ మార్చుతున్నారు. కానీ నష్టం తీవ్రత లేని ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించినా విస్మరిస్తుండటంపై నిర్వాసితులతో పాటు బిజెపేతర పార్టీల నేతలు మండిపడుతున్నారు.

ఉన్న భూమంతా పోతే 30 మంది ఉన్న మా కుటుంబం ఎట్లా బతకాలి..?

రాచబంటి రాము, కొదుమూరు, చింతకాని మండలం

మేము ఐదుగురం అన్నదమ్ములం. మాకు కొదుమూరు రెవెన్యూలో సర్వే నంబర్ 125, 143లో ఐదు ఎకరాల భూమి ఉంది. ఉన్న భూమిలో ఎకరం సూర్యాపేట–దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే కింద పోతుంది. నాగపూర్–అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే కింద నాలుగు ఎకరాలు పోతున్నాయి. ఉన్న భూమి మొత్తం పోతే మేము 30 మంది ఉన్న కుటుంబ సభ్యులం ఎట్లా బతకాలి? అరకొర పరిహారంతో మా బతుకులు ఏమి కావాలి? సర్వేను అడ్డుకొని తీరుతాం. అలైన్‌మెంట్ మార్చే దాకా విశ్రమించం.

విఆర్ఎల క్రమబద్ధీకరణ

- విఆర్ఎ సంఘం నేతలకు ఉత్తర్వులు అందజేసిన సిఎం

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు చిహ్నంగా మిగిలిన విఆర్ఎ వ్యవస్థను రద్దు చేసిన ప్రభుత్వం వారి సర్వీసులను క్రమబద్ధీకరించింది. ప్రస్తుతం విఆర్ఎలుగా పనిచేస్తున్న అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు సిఎం కెసిఆర్ ప్రకటించినట్టుగానే రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 20,555 మంది విఆర్ఎలను సూపర్ న్యూమరరీ పోస్టుల్లో క్రమబద్ధీకరించేందుకు వీలుగా ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో విఆర్ఎల క్రమబద్ధీకరణ, సర్దుబాటు, స్థిరీకరణ అంశాలపై ఆదివారం రాష్ట్ర సచివాలయంలో సిఎం కెసిఆర్ సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. నీరటి, మసూరు, లషర్ వంటి కాలం చెల్లిన పేర్లతో పిలుచుకుంటున్న, భూస్వామ్య వ్యవస్థకు చిహ్నాలుగా మిగిలిన విఆర్ఎ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తూ ఈ సమావేశంలో చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను విఆర్ఎల జెఎసి నేతలకు సిఎం అందజేశారు.

IN THE COURT OF THE HON'BLE JUDICIAL FIRST CLASS MAGISTRATE COURT, GUDIVADA
CC.NO. 74/2017

Between :
Station House Officer, Gudivada
1 Town Police Station ... Complainant
V/s
Rachakonda Ramakrishna,
S/o Venkateswarlu, 31 Years, Vysya, Near Saibaba Temple, Kodada, Telangana.
.... Accused

పై నెంబరు సిసిలో శ్రీ కోర్టువారు 82&83 Cr.P.C. ప్రొసీడింగ్స్ ఆర్డర్ వేస్తూ ముద్దాయికి వారెంట్ జారీచేసినారు. సదరు విషయమై ది. 31-7-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టునకు మీరు హాజరు కావలయును. లేనియెడల మీ పరోక్షమందు తదుపరి గ్రంథము జరుపబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

(కోర్టు ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా : 31-7-2023

ఇట్లు
స్టేషన్ హౌస్ ఆఫీసర్,
గుడివాడ-1 టౌన్ పి.ఎస్.



భారీగా తగ్గిన ఐడిబిఐ బ్యాంక్ ఎన్‌పిఎలు

న్యూఢిల్లీ : ఎల్ఐసి, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంలోని ఐడిబిఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1) 62 శాతం వృద్ధితో రూ.1,224 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.756 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.2,448 కోట్లుగా ఉన్న నికర వడ్డీపై ఆదాయం (ఎన్ఐఐ) గడిచిన క్యూ1లో 61 శాతం పెరుగుదలతో రూ.3,998 కోట్లకు పెరిగింది. మరోవైపు బ్యాంక్ మొండి బాకీలు తగ్గాయి. 2022 జూన్ ముగింపు నాటికి 20 శాతంగా ఉన్న బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు.. గడిచిన త్రైమాసికం ముగింపు నాటికి 5 శాతానికి తగ్గడం విశేషం. నికర నిరర్థక ఆస్తులు 1.26 శాతం నుంచి 0.44 శాతానికి పరిమితమయ్యాయి. ఐడిబిఐ బ్యాంక్‌లో ఎల్ఐసిలతీ 49.24 శాతం, కేంద్రానికి 45.48 శాతం, పబ్లిక్ షేర్‌హోల్డర్లకు 5.28 శాతం చొప్పున వాటాలున్నాయి.

సోనా మసూరీ ఎగుమతులను అనుమతించాలి

- యుఎస్‌లో సరిపడ బియ్యం నిల్వలున్నాయి
- డెక్కన్ గ్రెయింజ్ ఇండియా డైరెక్టర్ కిరణ్ కుమార్



హైదరాబాద్ : అమెరికాలో వచ్చే ఆరు నెలలకు సరిపడ బియ్యం నిల్వలు ఉన్నాయని హైదరాబాద్ కంపెనీ డెక్కన్ గ్రెయింజ్ ఇండియా డైరెక్టర్ కిరణ్ కుమార్ పోల తెలిపారు. ప్రస్తుతం సుమారు 12,000 మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయని.. అలాగే భారత్ నుంచి 18,000 మెట్రిక్ టన్నుల బియ్యం రవాణాలో ఉందని ఎగుమతిదార్లు అంచనా వేస్తున్నారని పేర్కొన్నారు. అక్కడి భారతీయుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం త్వరలోనే తగు నిర్ణయం తీసుకుంటుందన్న విశ్వాసం ఎగుమతిదార్లకు ఉందని కిరణ్ కుమార్ తెలిపారు. "కొరత భయంతో బియ్యం కోసం అధికంగా వెచ్చించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్య ఎక్కువ కాలం కొనసాగదు. అమెరికాలోని భారతీయులు సోనామసూరి బియ్యం అధికంగా వాడతారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నిషేధం నుంచి సోనామసూరి బియ్యంను మినహాయించాలి." అని కిరణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారత్ నుంచి నెలకు సగటున బాస్మతీయేతర బియ్యం 6,000 మెట్రిక్ టన్నులు యుఎస్‌ఎకు ఎగుమతి అవుతోందని వ్యాపారులు చెబుతున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాల వాటా 4,000 మెట్రిక్ టన్నులు ఉంటుందని సమాచారం.

దావా సమను
మహారాజశ్రీ చోడవరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్యసముఖమునకు
O.S.No. 29 / 2022

Between:
బోళెంపల్లి సూర్యనారాయణ . . . వాది
And:
కేతినిడ స్వర్ణలత . . . ప్రతివాది
టు: కేతినిడ స్వర్ణలత, భర్త నెలబాలుడు, స్వర్ణట్రేడర్సు ఫెర్టిలైజర్సుషాపు, సాగరం కోలనీ, సాగరం, వి.మాడుగుల మండలం, అనకాపల్లి జిల్లా. మరియు C/o. అఖిలేష్ భరద్వాజ్ ఫ్లాట్‌నెం. 101, శ్రీనిలయం అపార్టుమెంట్, వెంకటరమణ కోలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్–8

అనువారికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు వాది పేర నీవు తే:09-01-2020దీని వ్రాయించి యిచ్చిన ప్రొంసరీ నోటు అనలు పైకం మరియు వడ్డీ వెరసి రూ. 25,84,666/–లు మరియు దావా ఖర్చులు రాబట్టు నిమిత్తం మీ పైని పైనెంబరు దావా వాది దాఖలు చేసియున్నారు. అందు విషయమై మీకు ఎట్టి ఆక్షేపణలున్నచో వాయిదా అగు **తే:2-8-2023దీ ఉదయం 10-30 నిIIలకు** కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనచో మీ పరోక్షమందు తీర్మానించడమగును.

B.V.B.JAGANNADHA RAO
వాది తరపు అడ్వకేట్, చోడవరం
చోడవరం
తే:24-7-23

C.P.C. ఆర్డరు 38 రూ 5లు ప్రకారం నోటీస్
మహారాజశ్రీ చోడవరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్యసముఖమునకు
O.S. 29 / 2022 in I.A. 209/2022

Between:
బోళెంపల్లి సూర్యనారాయణ . . . వాది
And:
కేతినిడ స్వర్ణలత . . . ప్రతివాది
టు: కేతినిడ స్వర్ణలత, భర్త నెలబాలుడు, స్వర్ణట్రేడర్సు ఫెర్టిలైజర్సుషాపు, సాగరం కోలనీ, సాగరం, వి.మాడుగుల మండలం,అనకాపల్లి జిల్లా. మరియు C/o. అఖిలేష్ భరద్వాజ్ ఫ్లాట్‌నెం. 101, శ్రీనిలయం అపార్టుమెంట్, వెంకటరమణ కోలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్–8

యీ ప్రకటన ప్రచురింపబడిన రోజు నుండి 48 గంటలులోగా, పై నెంబరు దావా బాకీ అయిన రూ. 25,84,666/–లు పైని వివరించిన కోర్టులో Deposite చేయుట గాని లేదా సదరు పైకంకు హామీగా తగు 3rd party Surety యిచ్చుట గాని చేయని యెడల పై నెంబరు పిటిషనులో వివరించిన షెడ్యూలు ఆస్తిని ప్రథమ జప్తు చేయింపించ కోరుచూ పై నెంబరు వాది పై నెంబరు పిటిషను దాఖలు చేసినందున అందు విషయమై మీకు ఎట్టి ఆక్షేపణలున్నచో వాయిదా అగు **తే:02-08-2023దీ ఉదయం 10-30 నిIIలకు** కోర్టు వారి ఎదుట హాజరుఅయి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించడమగును.

B.V.B.JAGANNADHA RAO
వాది తరపు అడ్వకేట్, చోడవరం
చోడవరం
తే:24-7-23

ఎన్నికల బరిలో మాజీ మంత్రులు ?

- క్లీన్ స్వీప్ లక్ష్యంగా కదలికలు
- స్థానికంగా ఎమ్మెల్యేలపై వ్యతిరేకత
- కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే ప్రధాన పోటీ
- గెలుపోటములను నిర్ణయించనున్న బిజెపి, వామపక్షాలు

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

2023 డిసెంబర్‌లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడానికి వివిధ రాజకీయ పార్టీలు విశ్వప్రయత్నం చేస్తున్నాయి. 30 ఏళ్లుగా రాజకీయంలో ఉన్న ఉద్దండులు ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో ఎన్నికల వ్యూహాలు చేస్తున్నారు. ముఖ్యంగా జిల్లాకు చెందిన మాజీ మంత్రులు నాగం జనార్దన్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో బిఆర్ఎస్ ఎదురు ఈదుతుండగా కాంగ్రెస్ మాత్రం పట్టు సాధించడానికి ప్రజలలోకి వెళ్తున్నారు. వామపక్షాలు, బిజెపి, బిఎస్‌పి... గెలుపోటములను నిర్ణయించన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాగా ఏర్పడిన తర్వాత రెండోసారి తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరుగుతున్నాయి.

మొదటిసారి 2018 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో మంత్రి నాగం జనార్దన్ రెడ్డి బిజెపి నుంచి మహబూబ్‌నగర్ ఎంపిగా, ఆయన కుమారుడు నాగం శశిధర్ రెడ్డి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా పోటీ చేయగా.. ఇద్దరూ ఓడిపోయారు. అధికార టిఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి చేతిలో మాజీ మంత్రి సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రెడ్డి ఓటమిపాలయ్యారు. 2023 డిసెంబర్‌లో జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి టికెట్లు ఆశిస్తున్న ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉంది. ఆ నేపథ్యంలో ఒకరికొకరు సహకరించుకోవడం అసాధ్యం. కాగా, మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ నుంచి ఎన్నికల్లో నిలబడి తన సత్తా ఏంటో చూపాలని పట్టుదలతో ఉన్నారు. మరో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు 2018లో బిఆర్ఎస్ నుంచి కొల్లాపూర్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. తర్వాత బీరం హర్షవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ కండువా కప్పుకోవడంతో జూపల్లికి పార్టీలో ప్రాధాన్యత తగ్గింది. 2018లో తనను వనపర్తి, నాగర్‌కర్నూల్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు ఓడించారని ఆగ్రహంతో ఉన్న జూపల్లి.. కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మొత్తం క్లీన్‌స్వీప్ చేసి బిఆర్ఎస్ అధిష్టానానికి బుద్ధి చెప్పాలని జూపల్లి చూస్తున్నారు. ఈ నెల 30న కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొల్లాపూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

ఈ సభ విజయవంతం చేయడం ద్వారా ఓటర్లకు భరోసా కల్పించాలనే ఉత్సాహంతో ఉన్నారు. కాగా, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో బలంగా ఉన్న చింతలపల్లి జగదీశ్వరరావు, యువ నాయకుడు రంగినేని అభిలాష్ రావు సైతం టికెట్ ఆశిస్తున్నారు. కొల్లాపూర్‌లో నిర్వహించే సభ ద్వారా మేమంతా ఐక్యంగా ఉన్నామనే సంకేతాన్ని ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. కాగా, బిఆర్ఎస్‌లో ఉన్న సీనియర్ నాయకులు ఎవరూ బీరం హర్షవర్ధన్ రెడ్డికి దగ్గర కాలేకపోవడంతో ఆయనకు ప్రజా ఆదరణ కరువైంది. మరో మూడు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న తరుణంలో నాయకుల మధ్య సఖ్యత ఉంటే కాంగ్రెస్ గెలుపు ఇక్కడ సునాయాసమని చెప్పవచ్చు.

ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని కలలుగంటున్నారు. కాగా, తనకు వ్యతిరేకంగా మాట్లాడితే దాడులు చేయడం, కార్యకర్తలను తిట్లతో మందలించడం.. బాలరాజుకు పరిపాటిగా మారడంతో కార్యకర్తల్లోనే కాక ప్రజల్లోనూ ఆయనపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నాగర్‌కర్నూల్ ఎంపిగా ఉన్న పోతుగంటి రాములు లేదా ఆయన కుమారుడు భరత్ ప్రసాద్ అచ్చంపేట నుంచి బరిలో నిలవాలని భావిస్తున్నారు. గువ్వలకు టికెట్ వస్తే.. రాములు నుంచి సంపూర్ణ సహాయ సహకారాలు అందే అవకాశాలు లేవని ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన డిసిసి అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణకు అధికారపార్టీపై వ్యతిరేకత, ఎమ్మెల్యే పట్ల కోపం కలిసొచ్చే అంశాలుగా ఉన్నాయి.

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పట్ల ప్రజలు అసహనంతో ఉన్నారు. సంక్షేమ పథకాల అమలు ఎలా ఉన్నా ఇతను వ్యవహరిస్తున్న తీరు ప్రజలకు నచ్చడం లేదు. ఈసారి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి అవకాశం ఇస్తే సునాయాసంగా గెలుస్తారు. కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ నుంచి గోలీ శ్రీనివాసరెడ్డి, జడ్‌పి వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్ టిక్కెట్ ఆశిస్తున్నారు. వీరు తప్ప స్థానిక ఎమ్మెల్యేకు తిరిగి మరో అవకాశమిస్తే బిఆర్ఎస్ గడ్డుకాలం ఎదుర్కొనక తప్పదు. ఈ మధ్యనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ప్రముఖ ఎన్నారై, ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. ఈయన నియోజకవర్గంలో తన ట్రస్టు ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు. విద్యా వైద్యం, నిరుద్యోగులు, వ్యవసాయం, పేదలకు ఆవాసాలు తదితర వాటి కోసం ఇప్పటికే రూ.30 కోట్లకు పైగా ఖర్చు చేశారు. అలాగే, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, తలకొండపల్లి జడ్‌పిటిసి ఉప్పల వెంకటేష్ సైతం టికెట్ ఆశిస్తున్నారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటికే అనేక సేవలు సైతం అందించారు. ఇప్పటికే ఐదుసార్లు పోటీ చేసి ఓడిపోయిన తల్లోజూ ఆచారి సైతం టికెట్ ఆశిస్తున్నవారిలో ఉన్నారు. ఈసారి కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నాగర్ కర్నూల్ జిల్లాలో వామపక్షాలతో పాటు బిజెపి, బిఎస్‌పి ఓట్లు కీలకంగా మారనున్నాయి. బిజెపి నుంచి మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి వస్తే టిఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు సైతం ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో బిజెపికి పట్టు ఉంది. అచ్చంపేటలో సిపిఎంకు పట్టు ఉంది. బిఎస్‌పికి సైతం ఓటింగ్ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకటి రెండు ఓట్ల శాతంతో గెలిచే అవకాశాలుంటే వీరి ఓట్లే కీలకం కానున్నాయి. వరుసగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకతను ఏ పార్టీ తమకు అనుకూలంగా మార్చుకుంటుందో ఆ పార్టీకే విజయం చేకూరే అవకాశాలు ఉన్నాయని పలువురు రాజకీయవేత్తలు భావిస్తున్నారు.

HDFC BANK

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబయి–400013,
బ్రాంచి ఆఫీసు: 51, హెచ్‌డిఎఫ్‌సి హౌస్, కస్తూర్బా రోడ్, బెంగళూరు–560 001.
ఫోన్: 080–41183000, సిఐఎన్:L65920MH1994PLC080618, వెబ్‌సైట్:www.hdfcbank.com

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఏదైతే క్రింది సంతకందారు **హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి, ఇందు జాబితాలోని రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులను దిగువ ఇచ్చిన వివరాల ప్రకారం, సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల గతంలో తెలిసిన చిరునామాల ఆవరణల వద్ద నోటీసు అతికించుట జరిగింది. సదరు నోటీసుల కాపీలు క్రింది సంతకందారు వద్ద అందుబాటులో ఉంటాయి మరియు సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు అవసరమైనచో, క్రింది సంతకందారు నుండి ఏదేని పనిదినమున పనివేళల్లో సదరు కాపీలను సేకరించవచ్చును.

పై దానిననుసరించి, ఇందుమూలంగా మరోసారి సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల్లోగా ఇందు దిగువ వారి పేర్లకు ఎదురుగా పేర్కొనబడిన మొత్తాలను కాలం(సి)లో దిగువ పేర్కొనబడిన సదరు తేదీ నుండి చెల్లించు తేదీ/రియలైజేషన్ వరకు సదరు డిమాండ్ నోటీసుల్లో వివరించినట్లు వార్షికానికి 18%తో తదుపరి వడ్డీతోపాటు సదరు రుణగ్రహీతలచే నిర్వహించబడిన ఏవేని రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు/వ్రాతలుతో చదువుకోగలరు. రుణాన్ని తిరిగి చెల్లించుటకుగాను హామీగా సదరు రుణగ్రహీతలచేత దిగువ సెక్యూర్డ్ అసెట్స్‌ను **హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్** కు తాకట్టుపెట్టబడినవి. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్–సెక్షన్ (8) యొక్క నియమాలను రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర. సం	రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పేరు	పూర్తి బకాయి మొత్తాలు	డిమాండ్ నోటీసు తేది	సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తుల వివరణ
(a)	(b)	(c)	(d)	(f)
	(1) శ్రీ గణేష్ వైద్యనాథ్ తల్లి శ్రీమతి మీనాక్షి (రుణగ్రహీత) (మరణించినప్పటి నుండి) చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు, సక్సెసర్స్& అసైన్స్ ఆఫ్ శ్రీ గణేష్ వైద్యనాథం, (2) శ్రీ గణేష్ విద్యనాథన్ తల్లి మిస్ సహాన గణేష్ అలియాజ్ హన గణేష్, (రుణగ్రహీత)(మరణించినప్పటి నుండి) ప్రతినిధియైన వాస్తవ పోషకులు శ్రీమతి భారతి సుందరం చంద్రశేఖర్ కుంజ్, చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు, సక్సెస్సర్స్& అసైన్స్ ఆఫ్ శ్రీ గణేష్ వైద్యనాథన్ (3) మాస్టర్ స్పర్ష్ గణేష్ తండ్రి శ్రీ గణేష్ వైద్యనాథన్ (రుణగ్రహీత)(మరణించిన్పటి నుండి) ప్రతినిధులైన వాస్తవ పోషకులు శ్రీమతి భారతి సుందరం చంద్రశేఖర్ కుంజ్, చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు, సక్సెసర్స్& అసైన్స్ ఆఫ్ శ్రీ గణేష్ వైద్యనాథన్, మరియు వారి యొక్క తెలిసిన మరియు తెలియని చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు, సక్సెసర్స్& అసైన్స్, ఇరువురి నివాసం: విల్లా సి, 53–54, రెసిడెన్సీ అనన్యా, అన్నా ఎంక్లేవ్, ఇంజంబక్కం, చెన్నై, తమిళనాడు–600115, **మరియు:** ఫ్లాట్ నం.311& 311/1, అంతస్తు–3& టెర్రెస్, హబిటేటఽ, స్లెండరు ఇ& ఎఫ్ బ్లాకు, సైటు నం.16&45, మహాదేవపుర టౌను, ఖతా, 108, చిన్నపనహల్లి, కెఆరు పుర హెబ్లి, బేంగళూరు–560016, **మరియు:** ఇంటి నం.191, రోడ్డు నం.4, న్యూ నాగోలు కాలనీ, హైదరాబాదు, తెలంగాణ–500035.	రుణ ఖాతా నం. 621463939, 31.05.2023 నాటికి రూ. 88,24,161/– (రూపాయలు ఎనభై ఎనిమిది లక్షల ఇరువై నాలుగు వేల నూటా అరవై ఒకటి మాత్రమే)	29.06.2023 N.P.A. Date: 03.06.2023	**షెడ్యూలు "ఎ" ఆస్తి:** బెంగుళూరు ఈస్టు తాలూక, కెఆరు పురం హెబ్లి, చిన్నపానహల్ల గ్రామం వద్ద **3,53,925చ.అ.లు (సర్వే నం.16, విస్తీర్ణం 5 ఎకరాలు 6 గుంటలు మరియు సర్వే నం.45 విస్తీర్ణం 2ఎకరాల 39గుంటలు, మొత్తం 8 ఎకరాలు 5గుంటలు)** కొలతలతో మహాదేవపుర సిటీ మున్సిపలు కతా నం.108గల కన్వర్టెడు ల్యాండు మొత్తం మరియు **సరిహద్దులు:** తూర్పు: మిల్లెనియం హబిటేట్ అపార్టుమెంట్స్ మరియు ఉమ్మడి రోడ్డు, పడమర: సర్వే నం.16 యొక్క మిగతా భాగం, ఉత్తరం: సర్వే నం.16 యొక్క మిగతా భాగం, దక్షిణం: 40అ.ల రోడ్డు. **షెడ్యూలు "బి" ఆస్తి: ఐటెం–1: 705చ.అ.లు** విడదీయలేని భాగం, షెడ్యూలు "ఎ" ఆస్తి లో టైటిల్, ఇంటరెస్ట్. **ఐటెం–2: బిబిఎంపి కతా నం.108/373–ఎఫ్–311–ఎఫ్311/1,** ఫ్లోరింగ్ వైట్రిఫైల్డ్ టైల్స్ యొక్క **489చ.అ.** సాధారణ ఉపయోగ హక్కులతో 1261చ.అ. నిర్మాణ ఏరియాతో షెడ్యూలు "ఎ"లో వివరించిన ఆస్తిపై నిర్మించిన **"హబిటేట్ స్పెండూర్"**గా పిలువబడు భవనములో "ఎఫ్" బ్లాక్ యొక్క మూడవ అంతస్తులోని మూడు బెడ్ రూముల ఫ్లాట్ నం.311. **షెడ్యూలు "సి" ఆస్తి: ఐటెం–1: 235చ.అ.లు** విడదీయలేని భాగం, షెడ్యూలు "ఎ" ఆస్తి లో టైటిల్, ఇంటరెస్ట్. **ఐటెం–2: బిబిఎంపి కతా నం.108/373–ఎఫ్–311–ఎఫ్311/1,** ఫ్లోరింగ్ వైట్రిఫైల్డ్ టైల్స్ యొక్క **92చ.అ.** సాధారణ ఉపయోగ హక్కులతో 463చ.అ. నిర్మాణ ఏరియాతో షెడ్యూలు "ఎ"లో వివరించిన ఆస్తిపై నిర్మించిన **"హబిటేట్ స్పెండూర్"**గా పిలువబడు భవనములో 1050చ.అ.ల టెరెస్ ఏరియా వినియోగం మినహా హక్కులతో "ఎఫ్" బ్లాక్ యొక్క టెరెస్ అంతస్తులోని సింగిల్ బెడ్ రూముల ఫ్లాట్ నం.311/1 పెంట్ హౌస్.

ఒకవేళ సదరు రుణగ్రహీతలు చెల్లించు/రియలైజేషన్ తేదీ వరకు వర్తించబడు వార్షికానికి 18% తదుపరి వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొIIవాటితో పై చెప్పినట్లు **హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు** చెల్లించుటలో విఫలం చెందినట్లైతే, **హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్** ఖర్చులు& కన్సిక్వెనెస్‌గా సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పూర్తి బాధ్యతపైననే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించడు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్/స్థిరాస్తుల పై చర్యలు తీసుకొంటుంది.

సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు సదరు చట్టం క్రింద **హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్** యొక్క వ్రాతపూర్వక మందస్తు అనుమతిలేనిదే అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా పై చెప్పిన సెక్యూర్డ్ అసెట్స్/స్థిరాస్తులను బదిలీచేయలేరు. ఈ చట్టం లేదా దాని క్రింద రూపొందించిన రూల్స్ యొక్క నియమాలలో ఎవరైనా ఉల్లంగించినట్లైతే, చట్టం క్రింద ఇవ్వబడినట్లుగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు.

తేది: 25.07.2023
ప్రదేశం: తెలంగాణ

సం/– అధీకృత అధికారి
షార్ఫసీ యాక్ట్, 2002 క్రింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

27 అడుగులకు చేరిన లక్నవరం నీరు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ములుగు జిల్లా గోవింద రావుపేట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం లక్నవరం చెరువు సోమ వారం నాటికి 27 అడుగులకు చేరుకుందని నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం 33 అడుగులు కాగా ప్రస్తుతం కొన్ని రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో నీటి ఉధృతి పెరిగిందన్నారు. ఇలాగే మరో మూడు రోజులు వర్షాలు కొనసాగితే.. చెరువు పూర్తిగా నిండి మత్తడి పడుతుందని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారని, కాని అల్పపీడన ప్రభావంతో వారం పైగా ఏకధాటిగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటల్లోకి నీరు సమృద్ధిగా చేరిందన్నారు. రైతులూ వ్యవసాయ పనులను ముమ్మరం చేశారని, ఇవుడు రెండు పంటలకు డోకా లేదన్న అభిప్రాయంలో రైతులు ఉన్నారని తెలిపారు.

'మైనార్టీ బంధు కాంగ్రెస్ ప్రభుత్వమే'

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మైనార్టీలకు నిజమైన బంధువు కాంగ్రెస్ ప్రభుత్వమేనని టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ కన్వీనర్ షబ్బీర్ అలీ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ ప్రకటించిన మైనార్టీల బంధు అబద్ధమని విమర్శించారు. 2015-16లో 1.53 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుంటే వాటిని మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ బుట్టదాఖలు చేసిందని, ఏడేళ్ల తర్వాత 2.20 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే మళ్లీ అదే పరిస్థితి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీలకు కేవలం రూ.50 కోట్లు కేటాయిస్తే కాంగ్రెస్ నిరసన తెలిపిందని, దీంతో మరో రూ.70 కోట్లు అదనంగా చేర్చారని, అందులోనూ ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని తెలిపారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే మైనార్టీ బంధు వంద శాతం సబ్సిడీ పథకాన్ని ముందుకు తెచ్చారని చెప్పారు. ఈ పథకం కేవలం బిఆర్ఎస్, ఎంఐఎం మైనార్టీ ఓట్లు దండుకునేందుకేనని విమర్శించారు.

'మోసగించడంలో కెసిఆర్ను మించిన నాయకులు లేరు'

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజలను మోసగించడంలో సిఎం కెసిఆర్ను మించిన నాయకులు లేరని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్లో ఆయన మీడియాతో మాట్లాడారు. దళితులకు మూడెకరాలు, ప్రతి నియోజకవర్గంలో 1,500 మందికి దళిత బంధు వంటివి మాటలకే మిగిలిపోయాయని తెలిపారు. బిసిలకు ఎంత మందికి ఆర్థిక సహాయం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. గడిచిన ఐదేళ్లలో మైనార్టీ యాక్షన్ ప్లాన్ ఏమైందో చెప్పాలన్నారు. మైనార్టీలను కేసీఆర్ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింరిజర్వేషన్లు ఎత్తేస్తామని కిషన్ రెడ్డి అంటున్నారనీ, ఆ రిజర్వేషన్లు మతపరమైనవి కావని గుర్తుచేశారు.

విమల రణదివే పోరాట పటిమ అమోఘం

● ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి ● సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రమ



విమల రణదివే వర్ధంతి సభలో మాట్లాడుతున్న ఎస్వి రమ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కార్మికుల హక్కుల కోసం విమల రణదివే ప్రదర్శించిన పోరాట పటిమ అమోఘమని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రమ కొనియాడారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు అధ్యక్షతన కార్మికోద్యమ నేత విమల రణదివే 24వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, చుక్క రాములు, ఎస్వి రమ, సీనియర్ నాయకులు పి రాజారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ..పన్నెండేళ్ల వయస్సులో విమల ఉద్యమ ప్రస్థానం మొదలైందని చెప్పారు. 1930లో శాసనోల్లంఘన ఉద్యమంలో, విదేశీ వస్త్ర దుకాణం ముందు పికెటింగ్ చేస్తున్న ఆమెను బ్రిటీష్ పోలీసులు అరెస్టు చేశారని, ఆమెకు ఆరు నెలల పాటు కఠిన కారాగార శిక్ష విధించిందని వివరించారు. బొంబాయి, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రేడ్ యూనియన్ విస్తరణ కోసం పనిచేశారన్నారు. 1940లో గిర్ని కామ్గార్ యూనియన్లో కార్మికుల సాధారణ సమ్మెలో ఆమె క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆమె ప్లాంటేషన్ రంగంలో పని చేసి, సిఐటియు ప్లాంటేషన్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పడినప్పుడు మొదట ప్రధాన కార్యదర్శిగా, తర్వాత అధ్యక్షులుగా పని చేశారని తెలిపారు. ఆమె ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ వర్కింగ్ ఉమెన్ ఆవిర్భావ సభలో కన్వీనర్గా, 1989లో అంగన్వాడీ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షురాలుగా ఎన్నికయ్యారని చెప్పారు. దేశ వ్యాప్తంగా గ్రామీణ మహిళల హక్కుల కోసం ఆమె నిరంతరం కృషి చేశారని కొనియాడారు. సిఐటియూ పత్రిక వాయిస్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్, హిందీలో కామ్కాజీ మహిళ పత్రికకు కూడా ఎడిటర్గా పని చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సిఐటియూ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఎస్ వీరయ్య, జె వెంకటేష్, భూపాల్, టి వీరారెడ్డి, బి మధు, జె మల్లికార్జున్, జె చంద్రశేఖర్, బి మల్లేష్, ఎం వెంకటేశ్, కె ఈశ్వర్రావులతో పాటు వివిధ జిల్లాల నుండి వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్లోకి యాదాద్రి భువనగిరి డిసిసి అధ్యక్షులు అనిల్

● కెసిఆర్ సమక్షంలో చేరిక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ కుమార్రెడ్డి భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)లో చేరారు. భువనగిరి నియోజకవర్గంలో ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేస్తున్నది తప్పని అనిల్ కుమార్ రెడ్డి బహిరంగ ఆరోపణలు చేసిన గంటల వ్యవధిలోనే ప్రగతిభవన్లో కెసిఆర్తో సమావేశమయ్యారు. అక్కడ సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్లో చేరారు.

అనిల్కుమార్ రెడ్డి చేరిక సందర్భంగా సిఎం మాట్లాడారు. తెలంగాణలో రైతుల పరిస్థితి మెరుగుపడిందని చెప్పారు. ధరణి పోర్టల్ తెచ్చి భూములను డిజిట లైజేషన్ చేశామని వివరించారు. ధరణి ద్వారా యజమానులు మాత్రమే భూమి ఇతరులపైకి మార్చగలరన్నారు. అలాంటి ధరణిని తీసేస్తే రైతు బంధు నిధులు ఎలా జమ అవ్వాలి?అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాకముందు విద్యుత్ లేక పొలాలు ఎండిపోయేవని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశం లో ఎక్కడా లేనివిధంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్నారు. 3 గంటల విద్యుత్ అంటే కాంగ్రెస్ను రైతులు తిట్టుకుంటున్నారని.. 24 గంటలు ఇస్తే ఎవరికి అవసరమైనప్పుడు వారు వాడుకుంటారని చెప్పారు.

శాస్త్రీయ సంగీతం ప్రతిష్ట పెంచిన బాలమురళి

ప్రజాశక్తి -కల్చరల్

శాస్త్రీయ సంగీతం అంటే ఏ కొద్ది మంది సంప్రదాయ వాదులకు మాత్రమే పరిమితం అని భావించే కాలంలో సామాన్య ప్రజలను సైతం అస్వాదించే రీతిలో ప్రదర్శనలు ఇచ్చి ఆ సంగీతం ప్రతిష్టను బాలమురళి కృష్ణ పెంచారని పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయులు యాదిలో భాగంగా విఖ్యాత కర్ణాటక సంగీత కళాకారుడు పద్మవిభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాల మురళి కృష్ణ జయంతి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా దామోదర్ పాల్గొని ఆరవ ఏటనే మహాపండితులు ముందు గానం చేసి వారిచే మెప్పు పొందిన బాల మురళి జీవితాంతం సంగీతమే శ్వాసగా గడిపారని వివరించారు. అధ్యక్షత వహించిన గాన సభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి తమ తండ్రి కళా సుబ్బారావు గాన సభ అధ్యక్షునిగా ఉన్న కాలం నుంచి బాల మురళికి గాన సభ పట్ల ప్రత్యేక అభిమానం ఉందని తమ సోదరుడు దీక్షితులు అధ్యక్షుడుగా ఉన్న సమయంలో వారం రోజులు ఉచితం గా గాన సభ ప్రాంగణంలో సంగీతార్థులకు శిక్షణ నిచ్చిన ఉన్నత మానవతా మూర్తి బాల మురళి అని కొనియాడారు సాహితీవేత్త రమణ వెలమకన్ని కీలక ప్రసంగంలో బాల మురళి విశిష్టత ను తెలిపారు గాయని శ్రీమణి పాల్గొన్నారు

తనికెళ్ల భరణికి 'నారాయణరెడ్డి సాహితీ పురస్కారం'

ప్రజాశక్తి - కల్చరల్

వంశీ ఇంటర్నేషనల్, సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్, వేగేశ్న ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పుర స్కార గ్రహీత, పూర్వ రాజ్యసభ సభ్యుడు, మహాకవి డాక్టర్ సి.నారాయణ రెడ్డి 92వ జయంతి సందర్భంగా ప్రముఖ రచయిత, సినీనటులు, దర్శకులు, నిర్మాత తనికెళ్ల భరణికి 'డాక్టర్ సి. నారాయణరెడ్డి సాహితీ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని 25న చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో నిర్వహించబోతున్నట్లు వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు వివరించారు. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. వి. రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై సత్కరిస్తారని, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు బొల్లినేని కృష్ణయ్య, సినీ దర్శకులు రేలంగి నర్సింహా రావు, ఫ్యాక్టరీస్ డైరెక్టర్ బి. రాజగోపాలరావు, సీల్వెల్ కార్పొరేషన్ సిఎండి బండారు సుబ్బారావు, నంగునూరి చంద్రశేఖర్ పాల్గొంటారన్నారు. ఏడు దేశాల నుంచి అక్కడ స్థిర పడిన భారతీయులు సింగపూర్ తెలుగు సమాజం పూర్వ అధ్యక్షుడు వామరాజు సత్యమూర్తి, డాక్టర్ రమ్యారావు, తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ వైస్ చైర్మన్ రాజేష్ తోలేటి, ఫస్ట్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సిఇఒ (ఉగాండ) డాక్టర్ వ్యాస కృష్ణ బూరుగుపల్లి, డాక్టర్ విఆర్ ఆర్. పద్మజ, రచయిత్రి సాహిత్య జ్యోత్స్న కొలిపాక, గాయకుడు దివాకర్ అన్నదానం. హాజరవుతారన్నారు. శివశంకరి గీతాంజలి నేతృత్వంలో సినారె సినీగీతాలు- సిరిసిల్ల మానేరు గళాలు' పేరుతో కార్యక్రమం ఉంటుందన్నారు. ఇదే కార్యక్రమంలో గడ్డం నర్సయ్యచే వాయుగానం, ఎడమల శ్రీధర్రెడ్డిచే కయితికాల బంగారు కడ్డీ' జానపద గానం ఉంటుందన్నారు.

కమ్యూనిస్టుల్లేకుండానే మునుగోడులో గెలిచారా?

● మంత్రి హరీశ్రావుకు కూనంనేని సూటిప్రశ్న

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కమ్యూనిస్టుల్లేకుండానే మునుగోడులో ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలిచారా?అని మంత్రి హరీశ్రావును సిపిఐ రాష్ట్ర కూనంనేని సాంబశివరావు సూటిగా ప్రశ్నించారు. అంగన్వాడీ కార్యకర్తలనుద్దేశించి సిద్ధిపేటలో కమ్యూనిస్టుల ఉచ్చులో పడొద్దంటూ హరీశ్రావు వ్యాఖ్యానించడం పట్ల కూనంనేని తీవ్ర అభ్యంతరం తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలకు మనుషుల్లేరు, కార్యకర్తల్లేరు అనే వ్యాఖ్యలు మంత్రి గుండె మీద చెయ్యేసి ఆ మాట చెప్పగలుగుతారా?అని ప్రశ్నించారు. కమ్యూనిస్టు పార్టీలకు కార్యకర్తలు, మనుషుల్లేకుంటే మునుగోడులో బిఆర్ఎస్ పార్టీ గెలిచేదా? అని సోమవారం ప్రకటనలో నిలదీశారు. ఆ ఎన్నికల తర్వాత కమ్యూనిస్టుల మద్దతుతో గెలిచామంటూ బిఆర్ఎస్ అధినాయకు లు కృతజ్ఞతలు చెప్పిన విషయం వాస్తవం కాదా? పేర్కొన్నారు. నాడు కమ్యూనిస్టుల మద్దతు లేకుంటే ఈనాడు తెలంగాణలో బిజెపిని నిలవరించడం సాధ్యమయ్యేదా?అని ప్రశ్నించారు అంగన్వాడీ, ఆశా వర్కర్లే కాదు, రాష్ట్రంలోని, దేశంలోని ప్రతి కార్మికుడుకీ అండాదండా ఎర్రజెండా అని కూనంనేని తెలిపారు. ఇల్లు లేని పేదవాడి దగ్గర నుంచి, భూమి లేని నిరుపేదల వరకు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, రైతులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, పాత్రికేయులు, దుర్భర జీవితం గడిపే ప్రతి మనిషి వెనుకవుండి వారి కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామం వెళ్లినా, ఏ నియోజకవర్గం వెళ్లినా ఇప్పటికీ కమ్యూనిస్టుల్లేని ప్రాంతం ఒక్కటైనా చూపెడతారా?అని ప్రశ్నించారు. సమస్య ఎక్కడుంటే కమ్యూనిస్టులు అక్కడుంటారనీ, దాని పరిష్కారం కోసం ప్రశ్నిస్తారనీ, పోరాడతారని తెలిపారు.

ఆ ఉద్యోగులను సొంత రాష్ట్రాలకు బదిలీ చేయాలి

తెలంగాణ, ఎపిలో స్థానికేతరులుగా ఉన్న ఉద్యోగులను వారి సొంత రాష్ట్రాలకు మానవతా దృక్పథంతో బదిలీ చేయాలంటూ ముఖ్యమంత్రి కెసిఆర్కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ సోమవారం హైదరాబాద్లోని మఖ్దూంభవన్లో కూనంనేనిని తెలంగాణ నాన్ లోకల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం మోహన్రావు, ప్రధాన కార్యదర్శి వి సూర్యనారాయణ, తెలంగాణ నేటివ్ ఎంప్లాయిస్ వర్కింగ్ ఇన్ సీమాంధ్ర అసోసియేషన్ అధ్యక్షులు బి లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి వి అంజయ్య, నేతలు వి మురళికృష్ణ, శ్రీను, మల్లన్న, ప్రభాకర్, రామారావు, ప్రభాకర్ తదితరులు కలిసి వినతి పత్రం సమర్పించారు.

తెలంగాణ నుంచి బదిలీ కోసం ధరఖాస్తు చేసుకున్న సుమారు 1,380 మంది ఉద్యోగులను తీసుకుంటామని ఎపి సిఎం జగన్ హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఎపి నుంచి తెలంగాణకు వచ్చేందుకు సుమారు 1,808 మంది దరఖాస్తులు ఏడాది కాలంగా ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సీఎం కేసీఆర్కు లేఖ రాస్తానని కూనంనేని వారికి హామీ ఇచ్చారు.

30న కొల్లాపూర్లో భారీబహిరంగసభ

● ప్రియాంక గాంధీ చేత మహిళా డిక్లరేషన్ ప్రకటన
● డాక్టర్ మల్లు రవి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కొల్లాపూర్లో ఈనెల 30న నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ మహిళా డిక్లరేషన్ ప్రకటిస్తారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి తెలిపారు. సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. బహిరంగసభకు సంబంధించిన సన్నాహక సమావేశం మంగళవారం మహబూబ్ నగర్లో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. బహిరంగ సభలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎంపిపి మేఘారెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఆయన కుమారుడు రాజేష్ రెడ్డి, గద్వాల జడ్పీ చైర్ పర్సన్ సరితా తిరుపతయ్యా, ఆ జిల్లా సర్పంచ్లు, ఎంపి టిసిలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్లో చేరుతారని తెలిపారు. కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్కు వెళ్లే ఆలోచనలో ఎవరూ లేరని స్పష్టం చేశారు.

బిసిల సీట్లను వెంటనే గుర్తించాలి

ప్రతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లను బిసిలకు కేటాయించాలని ఉదయ్పూర్ డిక్లరేషన్లో నిర్ణయం తీసుకోవడాన్ని టిపిసిసి ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్ స్వాగతించారు. రాష్ట్రంలో 40 స్థానాలను వెంటనే గుర్తించి ప్రకటిస్తే సర్దుకుని ఐక్యంగా ముందుకెళ్తామని తెలిపారు. ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.

మణిపూర్ వెనుక కుట్ర కోణంపై 29న సమావేశం...

మణిపూర్ ఘటనల వెనుక కుట్ర కోణంపై సమావేశం నిర్వహించనున్నట్టు ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లయ్య నాయక్ తెలిపారు. నెల 29న మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు హైదరాబాద్ ప్రకాశం హాలులో జరిగే ఈ సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క హాజరవుతారని వెల్లడించారు.

గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాలి

● టిఎస్పిఎస్సి చైర్మన్కు పలువురు అభ్యర్థుల వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాలని దాదాపు 500 మంది అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్పిఎస్సి)ను శాంతియుతంగా విజ్ఞప్తి చేశారు. ఫ్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం టిఎస్పిఎస్సి చైర్మెన్ బి జనార్ధన్ రెడ్డిని సోమవారం పలువురు అభ్యర్థులు కలిసి వినతిపత్రం సమర్పించారు. వచ్చేనెల 29,30 తేదీల్లో గ్రూప్-2 రాతపరీక్షలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదేనెల ఒకటి నుంచి 23 వరకు గురుకుల బోర్డు పరీక్షలున్నాయని అభ్యర్థులు తెలిపారు. సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ మూడో తేదీ వరకు జెఎల్ పరీక్షలున్నాయని వివరించారు. ఈ రెండు పరీక్షల వల్ల గ్రూప్-2 రాతపరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షకు పరీక్షకు మధ్య కాలవ్యవధి ఉండేలా చర్యలు తీసుకుంటామనీ, అభ్యర్థులు అన్ని పరీక్షలకు సన్నద్ధమయ్యేలా వెసులుబాటు కల్పిస్తామంటూ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. దాంతోపాటు గ్రూప్-2 సిలబస్ మారిందని వివరించారు. కొత్త సిలబస్లో ఎకానమిలో 70 శాతం, పాలిటీ, సోషియాలజీ సబ్జెక్టుల సిలబస్ మారిందని తెలిపారు. వాటికి సంబంధించిన ప్రామాణిక పుస్తకాలు అందుబాటులో లేని కారణంగా సబ్జెక్ట్ నిపు ణులకూ కొత్త సిలబస్కు అనుగుణంగా పుస్తకాల తయారీకి సమయం పట్టిందని పేర్కొన్నారు. ఇటీవలే ఆ పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా రెండు, మూడు నెలలు మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొని చదవలేకపోయామని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రూప్-2 రాతపరీక్షలకు సంబంధించి నాలుగు పేపర్లకు సిలబస్ అత్యధికంగా ఉన్నందున వాయిదా వేయాలని కోరారు. సన్నద్ధమయ్యేందుకు రెండు, మూడు నెలల సమయం ఇవ్వాలని తెలిపారు. టిఎస్పిఎస్సి పాలకమండలిలో అంశాన్ని చర్చిస్తామని జనార్ధన్రెడ్డి హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఇతర పరీక్షలకు ఇబ్బందుల్లేకుండా అను కూలంగా ఉంటే వాయిదా వేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్-2 అభ్యర్థులు క్రాంతి, సరిత, ఎంఎస్ స్వామి, మిత్రా, సరితా, వెంకట్, భాస్కర్, లావణ్య, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

● సిఎంకు కాసాని డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేయాలని తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది, చేసేది అర్థం కావట్లేదు అన్నారు. హైదరాబాద్లోని ఎన్టిఆర్ ట్రస్ట్భవన్లో సోమవారం మెదక్ పార్లమెంటు పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు ఇల్లందుల రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుట్టి రాజు నాయకత్వంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక అవస్థలు పడుతుంటే నేటికీ వారికి సరైన ఉద్యోగాల కల్పన జరగలేదని విమర్శించారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3016 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి పదేండ్లు సమీపిస్తున్నా దాని గురించి కెసిఆర్ పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎకె గంగాధర్ రావు, జక్కిలి ఐలయ్య యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శి బిక్షపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

టిసిఇఐ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం ప్రారంభం

ప్రజాశక్తి-హైదరాబాద్ : దేశంలోనే అతిపెద్ద రీజినల్ ఈవెంట్స్ అసోసియేషన్లలో ఒకటైన తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టిసిఇఐ) అవార్డుల ప్రదానం సోమవారం ప్రారంభమైంది. తెలంగాణ టూరిజం సహకారంతో టిసిఇఐ ఎస్ఐడబ్ల్యుపిసి గ్లోబల్-2023 సదస్సు, టిసిఇఐ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమం హైదరాబాద్లోని హెచ్ఐసిసి హైటెక్స్లో జులై 24, 25న జరగనుంది. తొలి రోజు ప్రారంభోత్సవంలో పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిసిఇఐ ప్రెసిడెంట్ బలరామ్ బాబు, జనరల్ సెక్రటరీ, రవి బూర, ఎస్ఐడబ్ల్యుపిసి కన్వీనర్ శ్రవణ్ మాదిరాజు, టిసిఇఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కన్వీనర్, రమేష్ ముప్పన తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల గడువును పెంచాలి

● ఇంటర్ బోర్డు కార్యదర్శికి టిజిజెఎల్ఎ-475 వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థుల ప్రవేశాల గడువును పెంచాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ (టిజిజెఎల్ఎ-475) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ను సోమవారం హైదరాబాద్లో ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ ఆన్లైన్లో వినతిపత్రం పంపించారు. రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు మొదటి సంవత్సరం ప్రవేశం పొందటానికి ఈ నెల 25 వరకు మాత్రమే గడువుందని తెలిపారు. వారం రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఈ నెల 20 నుంచి 22 వరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిందని గుర్తు చేశారు. 23న ఆదివారం కావడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థులకు ఇబ్బంది ఏర్పడిందని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలను పరిశీలించి రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాలకు చివరి తేదీని పొడిగించాలని కోరారు.

కాళేశ్వరం వద్ద శాంతించిన గోదావరి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాళేశ్వరం పుష్కరఘాట్ వద్ద గోదావరి శాంతించింది. సోమవారం రాత్రికి 30 లక్షల క్యూసెక్కులతో ప్రవహిస్తోంది. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టులోని సరస్వతీ (అన్నారం) బరాజ్లో సోమవారం 32 గేట్లు ఎత్తి 75799 క్యూసెక్కుల నీటిని కిందకు వదులుతున్నారు. బరాజ్కు పార్వతి బరాజ్, మానేరు వాగు నుంచి 94910 క్యూసెక్కుల నీరు వస్తోంది. 10.87 టిఎంసిలకు 6.668 టిఎంసిల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

లక్ష్మీ బరాజ్లో వరద ప్రవాహం స్వల్పంగా తగ్గింది. ఆదివారం 5,49,210 క్యూసెక్కుల ప్రవాహం రాగా, సోమవారం 5,11,480 క్యూసెక్కులకు తగ్గింది. బరాజ్లోని 84 గేట్లకు 75 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో దిగువకు విడుదల చేస్తున్నట్లు భారీ నీటిపారుదల శాఖ డిఇఇ సురేశ్ తెలిపారు. బరాజ్ ప్రస్తుత నీటిమట్టం 6.7 మీటర్లుగా ఉంది.

మూడో వంతు మందికే పింఛను

● వికలాంగులకు అన్యాయం చేస్తున్న బిఆర్ఎస్
● బహిరంగ చర్చకు రావాలని సవాల్ముత్తినేని వీరయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని వికలాంగుల్లో మూడో వంతు మందికే పింఛన్ ఇస్తూ వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని టిపిసిసి వికలాంగుల విభాగం చైర్మెన్ ముత్తినేని వీరయ్య విమర్శించారు. సోమవారం గాంధీభవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగుల సంక్షేమంపై సిఎం కెసిఆర్ లేదా మంత్రులు చర్చకు రావాలనీ, లేకపోతే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం పోరాట ఫలితంగానే వారి పింఛన్ను రూ.4,016కు పెంచిందని తెలిపారు. 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం వారికి బడ్జెట్లో ఐదు శాతం అంటే రూ.16,025 వేలు పింఛన్ ఇవ్వాల్సి ఉందని వివరించారు. 2011లో 10,46,822 మంది ఉంటే ప్రస్తుతం వికలాంగుల జనాభా 13 లక్షలకు పెరిగే అవకాశముందని తెలిపారు. గతంలో ఏడు రకాల వైకల్యాలు కలిగిన వారే ఉంటే దాన్ని మరో 14 రకాల వైకల్యాలను చేర్చడం ద్వారా 21 రకాల వికలాంగులున్నారని, ఆ లెక్కన రాష్ట్రంలో 16 లక్షల నుంచి 17 లక్షల మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం నాలుగు లక్షల మందికి మాత్రమే పింఛన్ ఇస్తుంటే మిగతా 11 లక్షల మంది ఏమయ్యారని ప్రశ్నించారు.

ఉపాధి హామీ పథకం కింద వికలాంగులకు 150 రోజుల పని కల్పించి 25 శాతం పెంచి ఇవ్వాల్సి ఉన్నా.... కెసిఆర్ సర్కార్ దాన్ని అమలు చేయలేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోటరైజ్డ్ వెహికిల్ సబ్సిడీ రూ.500 ను ఎత్తేసిందని దుర్మార్గం బిఆర్ఎస్ ప్రభుత్వానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి హైదరాబాద్లో ఉన్న ఒక్క వికలాంగుల స్టడీ సర్కిల్ మూసేసిన ఘనత సిఎం కెసిఆర్దేనని ఎద్దేవా చేశారు. గృహలక్ష్మి, దళిత బంధు పథకాల్లో వికలాంగుల వాటా అమలు చేయడం లేదని, వారి సంక్షేమానికి సంబంధించిన 75కు పైగా జీవోలను తొక్కిపెట్టిందని బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్కు మానవత్వం ఉంటే వికలాంగుల సంఖ్య ఎంతో చెప్పాలని ముత్తినేని సవాల్ విసిరారు.

ఉద్యోగ భద్రత 'కరువు'

● ఉపాధిహామీ ఉద్యోగుల వెతలు
● 17 ఏళ్లయినా పర్మినెంట్ కాని వైనం
● గ్రామీణ అభివృద్ధిలో కీలక భూమిక
● పే స్కేల్ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం
● ఆందోళనల దిశగా సన్నద్ధం



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) ఉద్యోగుల వెతలు వర్ణనాతీతంగా ఉన్నాయి. 2006లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా నియమితులై నేటికీ 17ఏళ్లకు పైగా అయినా పర్మినెంట్ చేయక పోవడంతో ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని వీరువాపోతున్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాయింట్లు అన్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణ మైన విద్యార్హతలతో రాత పరీక్షలు రాసి జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపికైనా.. ఏళ్లకు ఏళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగులుగానే చెలామణి అవుతున్నారు. తెలంగాణ గ్రామీణ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సర్వీసెస్ (ఎస్ఆర్డిఎస్), ఫిక్స్డ్ టెన్యూర్ ఎంప్లాయిస్ (ఎఫ్టిఇ) పరిస్థితి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా ఉంది.

గ్రామీణ అభివృద్ధి శాఖ నిర్లక్ష్యం

గ్రామీణాభివృద్ధిశాఖలో పనిచేస్తున్న 'ఉపాధి' హామీ ఉద్యోగులను 2006లో విధుల్లోకి తీసుకున్నా 2008 నుంచి హెచ్ఆర్ పాలసీ అమలు చేస్తున్నారు. ఈ శాఖ పరిధిలోనే ఎస్ఆర్డిఎస్ను ఏర్పాటు చేసి ఎఫ్టిఇలుగా వీరిని కొనసాగిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,874 మంది ఫిక్స్డ్ టెన్యూర్ ఎంప్లాయిస్ (ఎఫ్టిఇ) ఉండగా ఖమ్మం జిల్లాలో 172 మంది పనిచేస్తున్నారు. వీరితో పాటు ఇదే సెర్ప్ సొసైటీ ద్వారా కాంట్రాక్టు పద్ధతిన తీసుకున్న ఇందిరా క్రాంతి పథకం (ఐకెపి) ఉద్యోగులను పర్మినెంట్ చేసిన గ్రామీణ అభివృద్ధి శాఖ.. ఉపాధిహామీ ఉద్యోగుల విషయంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తోందని సంబంధిత ఉద్యోగ సంఘాల జెఎసి ఆరోపిస్తోంది. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుతో పాటు మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, స్పెషల్ కమిషనర్లు, 70 మందికి పైగా ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నా తమకు పే స్కేల్ అమలయ్యేలా లేదని ఉపాధి హామీ ఉద్యోగులు వాపోతున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రికి రెండు పర్యాయాలు (జోగులాంబ గద్వాల బహిరంగసభ, ఆసిఫాబాద్ కలెక్టరేట్ ప్రారంభోత్స వం) వినతిపత్రాలు ఇచ్చారు. రాష్ట్రంలో ఏ ఒక్క ఉద్యోగ సంఘం కూడా ఇన్ని ప్రయాసాలకు ఓర్చి, ఇంతమంది ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించి ఉండకపోవచ్చని ఉపాధిహామీ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆవేదన వ్యక్తం చేస్తోంది.

గ్రామీణ అభివృద్ధిలో ఉద్యోగుల కీలక భూమిక..

గ్రామీణ అభివృద్ధిలో రాష్ట్రవ్యాప్తంగా 3874 మంది ఉద్యోగులుండగా వీరిలో 2072 మంది టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ అకౌంట్స్ అసిస్టెంట్స్ 887, అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్లు 396, ఇంజినీరింగ్ కన్సల్టెంట్/ జూనియర్ ఇంజినీర్లు 356, ప్లాంటేషన్ సూపర్వైజర్స్ 27, హెచ్ఆర్ మేనేజర్స్ 23, ప్రాజెక్టు ఆఫీసర్స్ 23, మొత్తం 26 హోదాలతో కూడిన ఉపాధిహామీ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో తెలంగాణ పల్లెలకు 13కు పైగా అవార్డులు రావడంలో వీరిపాత్ర ఎనలేనిది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన రాష్ట్ర దశాబ్ది అవతరణోత్సవాల్లో ప్రకటించిన 23 అంశాల్లో దాదాపు 10 నుంచి 15 అంశాల్లో ఉపాధిహామీ ఉద్యోగుల కృషి ఉంది. గ్రామాల్లో కీలకంగా పారిశుధ్య పనులు, మరుగుదొడ్ల నిర్మాణం, భూమి అభివృద్ధి పనులు, తెలంగాణ హరితహారం, అవెన్యూ ప్లాంటేషన్, మల్టీ లెవల్ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాలు, అంగన్వాడీ భవనాలు, శ్మశానవాటికలు, సెగ్రిగేషన్ షెడ్లు, రైతు వేదికలు, సిసి రోడ్ల నిర్మాణం...ఇలా ఎన్నెన్నో ఉపాధి హామీ ఉద్యోగుల కృషితో ముందుకు సాగుతున్నాయి. కరోనా వంటి విపత్కర సమయంలోనూ వీరందించిన సేవలు ప్రశంసలు అందుకున్నాయి. ఉపాధి ఉద్యోగులను పర్మనెంట్ చేసి, పేస్కేల్ అమలు చేయడంలో తమ వంతు సహకారం అందిస్తామని 60 మందికి పైగా ప్రజాప్రతినిధులు, చివరకు శాసనసభ, శాసనమండలి స్పీకర్లతో సహా వీరి న్యాయబద్ధమైన ఆకాంక్షకు మద్దతు తెలపడం గమనార్హం.

'ఉపాధి' ఉద్యోగులందరికీ భరోసానివ్వాలి.. ఎండి జలీల్ఖాన్, జేఏసీ, స్టేట్ కో కన్వీనర్

ఉపాధిహామీలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి. విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన ఉపాధిహామీ సిబ్బందిని ఆదుకోవాలి. గ్రామాల అభివృద్ధి, పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న 17 ఏళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా బతుకులు వెళ్లదీస్తున్నాం. ఇకనైనా పేస్కేల్ వర్తింపజేసి, పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని ప్రాధేయపడుతున్నాం. శాంతియుతంగా సాగుతున్న మా పోరాటాన్ని పరిగణనలోకి తీసుకోవాలని వేడుకుంటున్నాం.